ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ 2025-26 ఆర్థిక సంవత్సరంలో మన దేశం 7.7 శాతం వృద్ధిని నమోదు చేసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

2. దేశ వ్యాప్తంగా 9 లక్షల 42 వేల మందికి పైగా రైతులు ఖేత్ బచావో అభియాన్ లో చేరారని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది.

3. రాగల రెండు మూడు రోజుల్లో కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు విస్తరిచేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

4. టెస్టు క్రికెట్‌లో భాగంగా ఈరోజు న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్ పూర్ లో జరిగే మ్యాచ్‌లో భారత్, ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడుతుంది.

-----------------------------------------

## ADD.NT PM-SURAT VISIT

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, మన దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని, 2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశం **7.7 శాతం** వృద్ధిని నమోదు చేసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

నిన్న సాయంత్రం దామన్‌లో 2 వేల 970 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధానమంత్రి ప్రసంగిస్తూ.... ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో భారత్ ఒకటిగా కొనసాగుతోందని పేర్కొన్నారు. భారీ మౌలిక సదుపాయాల అభివృద్ధి , పేదల సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇస్తూ, సంస్కరణలతో ముందుకు దూసుకుపోతుందని దేశ ప్రజలకు హామీ ఇచ్చారు.

**Byte PM Modi**

గడిచిన దశాబ్ద కాలంలో దామన్ అండ్ డయ్యూ ఒక ప్రధాన పరివర్తనను చూసిందని మోదీ అన్నారు. ఈ ప్రాజెక్టులు కేంద్రపాలిత ప్రాంత అభివృద్ధిని వేగవంతం చేయడమే కాకుండా, యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని ప్రధానమంత్రి చెప్పారు.

**Byte PM Modi**

లక్షద్వీప్ కేంద్రపాలిత ప్రాంతం కోసం ప్రారంభించిన వివిధ సముద్రయాన ప్రాజెక్టుల ద్వారా, బ్లూ ఎకానమీ బలోపేతం అవుతుందని ప్రధానమంత్రి చెప్పారు. అలాగే, దామన్ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్‌ను ప్రారంభించడంతో పాటు, నమో హాస్పిటల్ ను దేశానికి అంకితం చేశారు.

**NSD**

----------------------

**PM - UP ASSAM -ENVIRONMENT DAY**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లో ఐదు కోట్లకు పైగా మొక్కలు నాటినందుకు ఆ రాష్ట్ర ప్రజలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సోషల్ మీడియా పోస్ట్‌ను పంచుకుంటూ.. ఏక్ పేడ్ మాకే నామ్ - అమ్మ పేరిట ఒక మొక్క ప్రచారంతో ప్రజలు పర్యావరణ పరిరక్షణకు పూర్తిగా కట్టుబడి ఉన్నారనేందుకు ఇది నిదర్శనమని ఈ విజయం నిరూపిస్తోందని మోదీ అన్నారు. ఉత్తరప్రదేశ్‌తో పాటు దేశం మొత్తం హరిత భవిష్యత్తును సాధించడంలో ఎంతో సహాయపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందని తెలిపారు.

అలాగే, పర్యావరణ దినోత్సవం నాడు అస్సాం ప్రజలు ఒక కోటికి రైగా మొక్కలు నాటినట్లు తెలిపిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ సోషల్ మీడియా పోస్ట్‌ను ప్రధానమంత్రి పంచుకున్నారు. అస్సాం ప్రజలను, ముఖ్యంగా ఆ రాష్ట్ర నారీ శక్తిని ప్రధానమంత్రి అభినందించారు.

**NSD**

----------------------

**PREZ- ENVIRONMENT DAY**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, సమ్మర్ యాన్యువల్ ఎడిషన్ 2026 లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న  రాష్ట్రపతి భవన్‌లోని అమృత్ ఉద్యానంలో దేశీయ పుష్ప జాతికి చెందిన దుపహరియా మొక్కను నాటారు. ఈ సందర్భంగా తోటలలో అపరాజిత, గుల్-మెహందీ, రుక్మిణి తో సహా దాదాపు 27 రకాల పుష్పించే జాతులను నాటుతున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో పెరిగే ఈ మొక్కలను వేర్వేరు స్థానిక పేర్లతో పిలుస్తారని రాష్ట్రపతి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

జీవవైవిధ్యాన్ని పెంపొందించడం, భారతదేశ అలంకరణ మొక్కల వారసత్వాన్ని పరిరక్షించడం ,ఉద్యానవనాల అందాన్ని, పర్యావరణ విలువను మరింత పెంచడమే ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్రపతి ముర్ము చెప్పారు.

**NSD**

----------------------

**PREZ - KARGIL STUDENTS**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న  రాష్ట్రపతి భవన్‌లో కార్గిల్‌కు చెందిన విద్యార్థులు , దివ్యాంగ పిల్లల బృందంతో సమావేశమయ్యారు. జాతీయ సమగ్రతా యాత్రలో భాగంగా ఈ బృందం రాష్ట్రపతి భవనాన్ని సందర్శించింది. ఈ సమావేశానికి సంబంధించిన కొన్ని విషయాలను

రాష్ట్రపతి సోషల్ మీడియా పోస్ట్ ద్వారా పంచుకుంటూ, విద్యార్థులు ,పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలియజేశారు.

**NSD**

---------------------

**SHAH - GDP DATA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో కూడిన ఆర్థిక సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నమోదైన **7.7 శాతం** జీడీపీ వృద్ధి రేటును ప్రస్తావిస్తూ, ప్రపంచం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో, ప్రధానమంత్రి విధానాలతో దేశం ప్రతి సవాలును అధిగమించిందని హోంమంత్రి పేర్కొన్నారు.

**NSD**

---------------------

**AGRICULTURE MINISTRY - CAMPAIGN**

దేశ వ్యాప్తంగా 9 లక్షల 42 వేల మందికి పైగా రైతులు ఖేత్ బచావో అభియాన్ లో చేరారని, సమతుల్య ఎరువుల వినియోగాన్ని ఈ ప్రచారం ఒక దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా మార్చిందని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. నేలను సారవంతం చేయడం, సమతుల్య ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం , స్థిరమైన వ్యవసాయ పద్ధతులను పెంపొందించడమే లక్ష్యంగా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రచారాన్ని ప్రారంభించింది.

ఈ అభియాన్ కింద ఇప్పటివరకు 17 వేల 800 కి పైగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, దాదాపు 6 లక్షల 98 వేల మంది రైతులకు చేరవయ్యామని, దీనితో పాటు, సుమారు 3 వేల 700 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి, 1 లక్షా 57 వేల మందికి పైగా పాల్గొన్నవారికి సమతుల్య ఎరువుల వినియోగం, నేల ఆరోగ్య నిర్వహణ , శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై సమాచారాన్ని అందించామని వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

రైతులకు సేంద్రీయ, ప్రత్యామ్నాయ పోషకాల వాడకం , సమగ్ర పోషక నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించడానికి 8 వేల 850 కి పైగా క్షేత్ర ప్రదర్శనలను ఏర్పాటు చేశామని , ఈ ప్రదర్శనలు  రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించెందుకు దోహదపడతాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**----------------------**

**RUSSIA- INDIA DEFENCE**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ కి ఐదవ తరం స్టీల్త్ యుద్ధ విమానం సుఖోయ్ సు-57ను ప్రతిపాదించి ఈ ప్రాజెక్టులో భారత్‌ను భాగస్వామిని చేయడానికి మాస్కో సిద్ధంగా ఉందన్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్ ఎకనామిక్ ఫోరమ్‌లో మాట్లాడుతూ, గగనతల రక్షణ వ్యవస్థలతో సహా ఇతర రక్షణ రంగాలలో కలిసి పనిచేయడానికి రష్యా ఆసక్తిగా ఉందని తెలిపారు.

భారత్ ప్రస్తుతం సుదర్శన్ చక్ర  అనే స్వదేశీ రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. ఇందులో రష్యాకు చెందిన ఎస్-400 క్షిపణి వ్యవస్థలు కీలక భాగం. అమెరికా ఆంక్షల హెచ్చరికలు ఉన్నప్పటికీ, భారత్ 5 బిలియన్ డాలర్లతో ఐదు ఎస్-400 యూనిట్ల ఒప్పందం చేసుకోగా, ఇప్పటికే నాలుగు సరఫరా అయ్యాయి. మరోవైపు, అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉన్న భారత ఐటీ రంగాన్ని పుతిన్ కొనియాడారు.

**NSD**

**----------------------**

**INDIA - PAK**

పాకిస్తాన్ బలవంతంగా ఆక్రమించుకున్న భారత భూభాగాలలోని గిల్గిత్-బాల్టిస్తాన్ అసెంబ్లీకి సాధారణ ఎన్నికలు నిర్వహించాలనే ఆ దేశ ప్రయత్నాలపై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ ఎన్నికలు ఈ నెల 7వ తేదీన జరగాల్సి ఉంది. 1947లో జమ్మూ కాశ్మీర్ పూర్తిగా,

చట్టబద్ధంగా భారతదేశంలో విలీనమైనందున, గిల్గిత్-బాల్టిస్తాన్‌తో సహా జమ్మూ కాశ్మీర్ ప్రాంతాలన్నీ భారత్‌లో అంతర్భాగమని, పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతాలలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలు, రాజకీయ అణచివేత ,ఆర్థిక దోపిడీ వంటి ప్రాథమిక సమస్యలను ఈ ఎన్నికలు మరుగున పెట్టలేవని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

ఈ ప్రాంతాలలో భౌతిక మార్పులు తీసుకురావడానికి పాకిస్తాన్ చేసే ప్రయత్నాలను భారత్ తిరస్కరించింది. ఇటువంటి చర్యలు పాకిస్తాన్ అక్రమ ఆక్రమణను దాచలేవని, ఆ భారత భూభాగాలను పాకిస్తాన్ తక్షణమే ఖాళీ చేయాలని భారత్ డిమాండ్ చేసింది.

**NSD**

----------------------

**EBOLA-CENTRAL AFRICA**

మధ్య ఆఫ్రికాలో ఎబోలా వ్యాప్తి 20,000కు చేరవచ్చని అమెరికా ఆరోగ్య అధికారులు అంచనా వేస్తున్నారు. యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ కంప్యూటర్ నమూనాల ఆధారంగా ఈ అంచనా వేసింది. ప్రజారోగ్య చర్యలు తీసుకోకపోతే, ఈ వ్యాప్తి తీవ్రమవుతుందని సిడిసి అధికారి డాక్టర్ సతీష్ పిళ్లై తెలిపారు. బ్రౌన్ యూనివర్శిటీకి చెందిన జెన్నిఫర్ నుజ్జో మాట్లాడుతూ, సరైన చర్యలు చేపట్టకపోతే ఈ వ్యాప్తి ప్రమాదకరంగా మారుతుందని, అయితే వీటిని ఖచ్చితంగా అంచనా వేయడం కష్టమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆఫ్రికా సిడిసి ప్రకారం దాదాపు 400 ధృవీకరించబడిన కేసులు, 63 మరణాలు నమోదయ్యాయి. అయితే, అధికారికంగా నమోదు కాని కేసులు ఇంకా చాలా ఉండవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**NSD**

----------------------

**IMD - WEATHER**

కేరళ, మాహేలలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు  అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ **రెడ్ అలర్ట్** జారీ చేసింది. మరోవైపు తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, యానాంలలో ఎండతీవ్రత ఉండే అవకాశం ఉందని వాతావరణ సంస్థ తెలిపింది. రానున్న రెండు మూడు రోజుల్లో కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు విస్తరిచేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఆ శాఖ అంచనా వేసింది. గోవా, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలలో ఇటువంటి పరిస్థితులే ఉంటాయని IMD పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో అస్సాం, మేఘాలయ, తీరప్రాంత కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

**----------------------**

**CRICKET TEST-IND VS AFG**

టెస్టు క్రికెట్‌లో భాగంగా ఈరోజు న్యూ చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో భారత్, ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడుతుంది . ఆఫ్ఘనిస్తాన్ తన తొలి టెస్ట్ మ్యాచ్ ఆడిన 2018 తర్వాత ఈ రెండు జట్ల మధ్య జరుగుతున్న మొదటి టెస్ట్ మ్యాచ్ ఇదే కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియాకు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ ఉదయం 9 గంటల 30 నిమిషాలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది.

**NSD**

**----------------------**

**BAIG : HC** **NP-I**

**05.06.2026**

**ADD.NT PM-SURAT VISIT**

Prime Minister Narendra Modi has asserted that the foundation of the

Indian economy remains exceptionally strong, with the nation recording a 7.7 percent growth in the fiscal year 2025-26 despite a global economic crisis.

Addressing a large gathering after launching a series of developmental projects worth over 2970 crore rupees in Daman this evening today, the Prime Minister noted that India continues to be among the fastest-growing economies in the world. He assured the citizens that the country will forge ahead with its reform express while prioritizing massive infrastructure development and welfare schemes for the poor.

**(Byte PM Modi)**

Mr.Modi said the union territory has witnessed a major transformation in the past decade. He emphasized that the projects launched today will not only boost the development of the Union Territory but will also unlock vast new employment opportunities for the youth.

**(Byte PM Modi)**

The Prime Minister emphasized that India's vision for a robust Blue Economy will be significantly strengthened through the various maritime projects launched today for Union territory of Lakshadweep. He also inaugurated the new terminal at Daman airport and dedicated Namo hospital to the nation.

**<><>APARNA KHUNT,**

**SURAT, MAIL, 2141 HRS**

**SJ** **MP-I**

**06.06.2026**

**AGRICULTURE MINISTRY - CAMPAIGN**

The Ministry of Agriculture and Farmers Welfare said that more than 9.42 lakh farmers across the country have joined the Khet Bachao Abhiyan as of June, transforming the campaign for balanced fertiliser use into a nationwide mass movement. The campaign, launched by the Union Ministry of Agriculture and Farmers' Welfare, aims to promote balanced fertiliser application, conserve soil fertility and encourage sustainable farming practices.

The Agriculture Ministry informed that over 17 thousand 800 awareness programmes have been organised so far under the campaign, reaching nearly 6.98 lakh farmers. In addition, around 3 thousand 700 training programmes have been conducted, providing information on balanced fertiliser use, soil health management and scientific farming

techniques to more than 1.57 lakh participants. The Ministry said that over 8 thousand 850 field demonstrations have also been organised to provide practical exposure to farmers on the use of organic and alternative nutrient sources, as well as integrated nutrient management techniques. These demonstrations are aimed at improving long-term soil productivity and reducing excessive dependence on chemical fertilisers.

**<><>CB/AKSHIT/ROHAN/0514**

**PARAS** **EP-I**
**05-06-2026**
**IMD - WEATHER**

India MeteorologicalDepartment has forecast favourable Conditions for further advancement of southwest monsoon over some parts of Karnataka, Maharashtra and Andhra Pradesh during the next two to three days. IMD has also predicted similar conditions over parts of Goa, Tamil Nadu and some parts of Northeastern states. Meanwhile, IMD has issued a red alert for Extremely heavy rainfall at isolated places of Kerala and Mahe tomorrow. The Met Department has also forecast heavy to very heavy rainfall over Assam, Meghalaya, Coastal Karnataka and Tamil Nadu, Puducherry and Karaikal during the next two days.

The weather agency said that Coastal Andhra Pradesh and Yanam can experience heat wave conditions tomorrow. Meanwhile, Odisha is likely to witness hot and humid weather conditions.

**<><>AKSHIT/ROHAN/2021HRS**

**BAIG:MS** **NP-I**
**05.06.2026**
**SHAH - GDP DATA**

Union Minister Amit Shah today said that India's growth journey continues to fuel economic prosperity under the visionary economic reforms

initiated by Prime Minister Narendra Modi.

Referring to the GDP growth rate of 7.7 per cent recorded in the financial year 2025–26, Mr Shah said, the achievement reflects the strength India's economy has acquired over the past 12 years. The Home Minister further noted that even at a time when the world is grappling with an economic crisis, the Prime Minister's farsighted policies have helped the nation safely navigate every challenge.

**<><>ANUPAM/ROHAN/2245 HRS**

**BAIG:MS NP-I**
**05.06.2026**

**PREZ- ENVIRONMENT DAY**

President Droupadi Murmu today planted Dupahariya (Pentapetes phoenicea), an indigenous flowering plant species, in the Amrit Udyan at Rashtrapati Bhavan on the occasion of World Environment Day, as part of the Summer Annual Edition 2026.

In a social media post, the President said that around 27 flowering species, including Aparajita (Clitoria ternatea), Gul-mehndi (Impatiens balsamina) and Rukmini (Ixora acuminata) are being planted in the gardens. She said these species are grown in different parts of the country and are known by distinct local names.

President Murmu said the initiative aims to promote seasonal biodiversity, preserve India's ornamental plant heritage, and further enhance the aesthetic and ecological value of the gardens. She added that it will also provide visitors with an opportunity to appreciate the rich diversity of flowering plants traditionally cultivated across different regions of the country.

**<><>ANUPAM/ROHAN/2218 HRS**

**BAIG:MS NP-I 05.06.2026**

**PM - UP ASSAM -ENVIRONMENT DAY**

Prime Minister Narendra Modi has congratulated people of Uttar Pradesh for planting over five crore saplings on World Environment Day. Sharing a social media post of Uttar Pradesh Chief Minister Yogi Adityanath

on, Mr Modi said, this amazing success associated with the Ek Ped Maa Ke Naam campaign shows that today people are completely committed to environmental protection. He expressed confidence that such initiatives will be very helpful in realizing the green future of Uttar Pradesh as well as the entire country. He added that it will inspire every countrymen.

Sharing a social media post of Assam Chief Minister Himanta Biswa Sarma who informed that people of Assam planted over 1.02 crore plants on Environment Day, the Prime Minister congratulated to the people of Assam, especially the Nari Shakti of the state for taking the lead in this effort aimed at building a sustainable planet. He said, it's a commendable feat.

**<><><>ANUPAM MISHRA/MAIL/2340 HRS**

**SJ: MP-II 06.06.2026**

**CRICKET TEST-IND VS AFG**

In cricket, India will take on Afghanistan in a one-off Test match at the Maharaja Yadavindra Singh International Cricket Stadium in Mullanpur, New Chandigarh, today. The match will be the first Test between the two sides since 2018, when Afghanistan played its maiden Test match. Shubman Gill will lead Team India. Play will begin at 9:30 AM Indian Time each day.

**<><><>BIMAL/CB/NET/0436 HRS**

**SJ MP-I**
**06.06.2025**
**INDIA - PAK**

India has lodged a strong protest with Pakistan regarding the neighbouring country's plans to hold General Elections to the so-called Gilgit-Baltistan Assembly in the Indian territories illegally and forcibly occupied by Pakistan. The elections are scheduled for 7th of this month. India has reiterated its well-known position that the entire Union Territories of Jammu and Kashmir including the so-called Gilgit-Baltistan are integral and inalienable parts of India as a result of complete, legal and irrevocable accession of Jammu and Kashmir to India in 1947. External Affairs Ministry said in a statement that such endeavours by Pakistan cannot mask the underlying issues of grave human rights violations, political repression, economic exploitation and denial of freedom in territories illegally occupied

by Pakistan.

New Delhi has categorically rejected any attempts by Pakistan to bring material change to areas under Pakistan’s illegal occupation, and underlined that such actions cannot hide the fact that Pakistan illegally remains in possession of Indian territories, which must be vacated.

**<><>CB/Suparna/0437 hrs**

**SJ**
**MP-II 06.06.26**

**RUSSIA- INDIA DEFENCE**

Russian President Vladimir Putin has offered New Delhi Russia's fifth-generation stealth aircraft Sukhoi Su-57 and proposed its joint production in India, highlighting the strong strategic partnership between the two countries. In an interaction with heads of leading global news agencies on the sidelines of the St Petersburg Economic Forum, Mr. Putin said, Moscow is still keen to involve New Delhi in the Su-57 aircraft programme. Mr. Putin also expressed Russia’s willingness to collaborate with India on other critical defence platforms, including integrated air defence systems and related hardware.

India is developing an indigenous air defence system, Sudarshan Chakra, with Russian-origin S-400 missile systems expected to be a key component. Earlier, India signed a five US billion deal with Russia to procure five S-400 air defence missile system units despite US warnings that the purchase could trigger sanctions. Four squadrons have been delivered, while the fifth is yet to arrive.

Separately, Mr. Putin hailed India as one of the leading players in the IT industry, which accounts for a significant share of the global software market.

**CB/VIKAS/NET/0524**

**SJ: MP-II 06.06.2026**

**EBOLA-CENTRAL AFRICA**

The Ebola outbreak in Central Africa could grow to 20,000, according to a new analysis by US health officials. The US Center for Disease Control and Prevention (CDC) published a range of scenarios generated by computer models, spanning from 10,000 cases to more than 20,000. A worst-case scenario could approach the worst Ebola outbreak in history. Dr. Satish Pillai, Incident Manager for the CDC's Ebola response, said without strong public health interventions, the modeling work suggests an outbreak of that scale is possible. Jennifer Nuzzo, director of Brown University's Pandemic Center, said the modeling affirms what we have worried about since the beginning. This outbreak is following dangerous trajectory if more is not done to stop the spread of Ebola. But she cautioned it can be extremely difficult to predict how outbreaks will progress. The Africa Centre for Disease Control and Prevention said that there have been about 400 confirmed cases, including 63 deaths. Experts say there are likely others that haven't been diagnosed or reported.

**<><><>BIMAL/PTI/0528 HRS**

**BAIG:MS** **NP-I**

**05.06.2026**

**PREZ - KARGIL STUDENTS**

President Droupadi Murmu today met a group of students and specially abled children from Kargil at Rashtrapati Bhavan. The group visited Rashtrapati Bhavan as part of the National Integration Tour.

In a social media post, the President shared glimpses of the interaction and extended her best wishes to the students and children for their future endeavours.

**<><>ANUPAM/ROHAN/2356 HRS**